# శక్తి

సృష్టి ఆరంభంలో పరమాత్మ యొక్క స్వచ్ఛమైన చైతన్యం మరియు స్వచ్ఛమైన శక్తి మాత్రమే ఉన్నాయి. స్వచ్ఛమైన శక్తి నిర్గుణ స్థితిలో ఉంటుంది. ఇది నిరంతరం ప్రవహిస్తూ, అనుభవం పొందుతూ తన గురించి తాను తెలుసుకుంటుంది. ఈ సృష్టిలో ఉన్న ప్రతీది శక్తి స్వరూపమే. కనుక శక్తి అనేది ఎల్లప్పుడూ ఒకే స్థితిలో ఉండదని గ్రహించండి. ప్రతీ స్థితి తాత్కాలికమైనదే. ఉదా: ల్యాండ్ ఫోన్ నుంచి మొబైల్ పుట్టినట్టు, శక్తి కూడా ఎల్లప్పుడూ ఒకే స్థితిలో ఉండకుండా నిరంతరం పరివర్తన చెందుతూ ఎదుగుతూనే ఉంటుంది.

శక్తి నిరంతరం ఎదుగుతూ పరివర్తన చెందడానికి ఇష్టపడుతుంది. కాని ఎప్పుడైతే మనం శక్తిని అంతరంలో ఎదగనివ్వకుండా నిలిపి ఉంచాలని ప్రయత్నిస్తామో అప్పుడది క్రుళ్ళిపోతుంది. అప్పుడది ఏదో ఒక రకంగా ఆ స్థితి నుంచి బయటకు రావాలని చూస్తుంది. అది దుఃఖం లేదా బాధ లేదా నొప్పులు లేదా చికాకులు లేదా రోగాల ద్వారా బయటకు వస్తుంది. మన లోపల ఉన్న పాతశక్తి ఈ ఈ రూపాల్లో బయటకు వస్తుంది. మనకి ఈ విషయం తెలియక వీటితో యుద్ధం చేస్తాం. కాబట్టి శక్తి నిరంతరం ప్రవహించేందుకు, ఎదిగేందుకు మనం సహాయం చేయాలి.

మనం శక్తిని సృష్టించలేం లేదా నాశనం చేయలేం. కాని శక్తిని ఒక రూపం నుంచి ఇంకొక రూపానికి మార్చగలం. కనుక ఏ శక్తిని చంపలేం. అంటే కామ, క్రోధ, లోభ, మోహ, మధః, మాశ్చర్యం, కోపం, నొప్పి, భయం, బాధ, జాలి, స్వార్ధం, నిస్వార్ధం, ఆరోగ్యం, అనారోగ్యం మొదలగు శక్తులను చంపలేమని, వీటి రూపాన్ని మాత్రమే పరివర్తన చెందించగలమని గ్రహించండి. కాబట్టి పెయిన్ కిల్లర్స్ వాడి నొప్పిని చంపాలి అనుకుంటే మీరు పొరపాటు పడినట్టే, ఎందుకంటే అది ఇంకొక నెగెటివ్ రూపంలో మళ్ళీ తిరిగి మీ దగ్గరకు వస్తుంది. అంటే బాధ, లేదా వేరే ఏ రోగం రూపంలోనైనా మీ దగ్గరకు వస్తుంది, లేదా చిన్న చిన్న నొప్పులు అన్నీ కలిసి పెద్ద క్యాన్సర్ రూపంలో మీ దగ్గరకు రావచ్చు.

పాజిటివ్ సంకల్పం పెట్టి నెగెటివ్‌తోటి యుద్ధం చేస్తే, మనం పెట్టిన సంకల్పానికి ఆకర్షించిన శక్తినంతా ఆ నెగెటివ్ ఆలోచనలు గ్రహించి అవి బలపడి మనకు ఫలితాలు రాకుండా చేస్తాయి. అందుకే ఆఖరికి నెగెటివే గెలుస్తోంది, అంటే అందరూ ఆఖరికి రోగాల ద్వారా లేదా సమస్యల ద్వారానే చనిపోతున్నారు. ఇక్కడ ముఖ్యంగా గుర్తించాల్సిన విషయమేమిటంటే, సమస్య నెగెటివ్‌లో లేదని, మనం దానిని చెడు శక్తిగా భావించి, అది హాని చేయడానికే వస్తోందని నమ్మి, దానితో యుద్ధం చేయడంలోనే లోపం ఉందని తెలుసుకోండి. ఇలా చేయడం వలన మనం ఎన్నటికీ ప్రశాంత స్థితికి చేరలేం, ఎందుకంటే ప్రతీ పనిలో మనకు నచ్చని దానితో మన లోపల యుద్ధం చేయడం వలన భయాందోళనలు ఎల్లప్పుడూ ఉంటాయి

కనుక. మనం గెలిచినా కూడా శత్రువు పొంచి వున్నాడనే భయం ఎప్పుడూ ఉండి మనకు ప్రశాంతత లేకుండా చేస్తుంది.

కనుక ప్రశాంతంగా ఉండడానికి శాశ్వతమైన పరిష్కారం ఏమిటంటే, సమస్యలు లేదా నెగెటివ్‌లు, మిమ్మల్ని నాశనం చేయడానికి సృష్టింపబడినవి కావని, అవి మీకు సహాయం చేయడానికే, మీలో కొత్త సామర్థ్యాలను మేల్కొల్పి మీ ఎదుగుదలకు సహకరించడానికే ఇక్కడ ఉన్నాయని అనుభవంలో తెలుసుకోవడం. నా జీవితాన్ని నేనే సృష్టించుకుంటున్నాను అని భావించి, జీవితం యొక్క పూర్తి బాధ్యతను తీసుకుని, శక్తి యొక్క స్వభావాన్ని అర్థం చేసుకుని మరియు దానికి సహకరించిన మాస్టర్‌కే అది సహాయం చేస్తుంది. బాధితుడిగా భావిస్తూ, తన సమస్యలకు ఇతరులే కారణం అని భావించే వారికి శక్తి ఏమాత్రం సహాయం చేయదు. కనుక చెడు శక్తిని ఉన్నది ఉన్నట్టుగా అంగీకరించినట్లయితే, అది కూడా మీ సంకల్పం నెరవేరడానికి సహాయం చేస్తుందని గ్రహించండి.

ఈ సృష్టిలో మీకంటే అల్పులు మరియు ఉన్నతమైన వారు ఎల్లప్పుడూ ఉంటారు. కనుక మీకంటే అల్పస్థితిలో ఉన్నవారిని క్షమించాలి, గౌరవించాలి, వారి స్థితిని అర్థం చేసుకుని మీ ప్రేమను వారికి అందించి, అవకాశం ఇస్తే వారి ఎదుగుదలకు సహకరించాలి. అలాగే మీకంటే ఉన్నత స్థితిలో ఉన్నవారిని ఆరాధించాలి, పూజించాలి, ఆదర్శంగా తీసుకుని వారి స్థితికి ఎదగడానికి ప్రయత్నించాలి. అంటే అల్పులపై గెలిచి వారిపై ఆధిపత్యాన్ని సాధించాలనే అలవాటును మానేయండి, ఎందుకంటే వారు మీకంటే ఉన్నత స్థితికి చేరే అవకాశం ఉంది కనుక. అలాగే ఉన్నతమైన వారిపై గెలవాడినికి ప్రయత్నించే అలవాటును కూడా ఆపేయండి, ఎందుకంటే ఉన్నతమైనవారి చేతిలో మీరు తప్పక అపజయం పాలౌతారు. అనగా ఎవరితోనైనా ఏ శక్తితోనైనా ఉదాహరణకు కోపంతో మీరు హాయిగా ఉండగలిగితే దానికి మీరు ప్రేమను అందించండి. ఒకవేళ మీరు దానిని అదుపుచేయలేకపోతే, మీరు దానితో హాయిగా ఉండలేకపోతే, దానిని మీకంటే ఉన్నతమైనదిగా, దైవం యొక్క ప్రతినిధిగా భావించి, దానితో హాయిగా ఉండగలిగే స్థితికి మిమ్మల్ని తీసుకెళ్ళమని సూచించి, దానికే అంకితమవ్వండి.

పాలల్లో విషం వేస్తే, పాలన్నీ విషంగా మారుతాయి, లేదా పాలల్లో పెరుగు వేస్తే అది పెరుగుగా పరివర్తన చెందుతుంది. అలాగే కోపాన్ని చెడుగా భావించి దానికి ద్వేషాన్ని అందిస్తే, అది క్రోధంగా మారుతుంది, అగ్నికి ఆజ్యం పోసినట్టు అవుతుంది. లేదా కోపాన్ని దివ్యంగా భావించి, దానికి ప్రేమను అందిస్తే, దానిని ప్రేమతో గమనిస్తే, అది ప్రేమగా పరివర్తన చెందుతుంది. కనుక మీరు అన్ని మంచి-చెడు శక్తులను ప్రేమతో గమనించి వాటిని దివ్యమైన శక్తులుగా పరివర్తన చెందడానికి సహకరించినప్పుడే, మీరు

న్యూ ఎనర్జీ కాన్సెప్ట్‌ని ఉపయోగించుకున్నట్లు అవుతుందని లేకుంటే మీరు దీనిని ఫాలో కావట్లేదని గ్రహించండి.

కాబట్టి కోపం లేదా మిగతా చెడు శక్తులు అధికంగా ఉంటే, అసంతృప్తికి అలజడికి లోనుకాకండి. అది అధికంగా ఉండడం అంటే మీరు అధిక శక్తిని కలిగి ఉన్నారని చూపిస్తోంది. కాబట్టి చెడు శక్తులు ఉన్నందుకు సంతోష పడండి. అయితే వాటిని సద్వినియోగం చేసుకోండి కాని దుర్వినియోగం చేయకండి. అగ్నిని ఇల్లు తగలబెట్టడానికి లేదా ఇంటిని దీపాలతో వెలిగించడానికి ఉపయోగించవచ్చు.

అంటే ఇక్కడ గ్రహించ వలసిన విషయం ఏమిటంటే, ఏ శక్తి అయినా తటస్థంగా అమాయకంగా ఉంటుంది. దానిని ఎలా ఉపయోగించుకోవాలనే విషయం అది మీకు తెలుపదు, మీరే నిర్ణయించాలి. ఆహార పదార్థాలతో సహా అన్ని శక్తి రూపాలకు సహాయం చేసే గుణము మరియు చంపే గుణము రెండూ ఉంటాయి. శత్రువుగా భావిస్తే చంపేస్తాయి, మిత్రుడిగా భావిస్తే సహాయం చేస్తాయి. కనుక మంచి-చెడు లక్షణాలన్నింటికీ, నన్ను ఆనందంతో కూడిన ఆరోగ్య స్థితికి లేదా బాంధవ్య స్థితికి లేదా మరేస్థితికైనా తీసుకెళ్ళమని గైడ్ చేయండి. మీరు గైడ్ చేయకుంటే, ఇంతకు ముందు మీకు ఆ లక్షణం పట్ల ఏ భావన ఉన్నదో ఆ వైపే అది మిమ్మల్ని తీసుకువెళ్తుంది. అలాగే మీరు మందులు వాడాలని నిర్ణయిస్తే, వాటిని ప్రేమతో వేసుకుని, ఆనందంతో కూడిన ఆరోగ్యం వైపు నన్ను తీసుకెళ్ళమని సూచిస్తే, అవి కూడా మీకు చెడు పట్ల ప్రేమ పుట్టేలా చేసి మీ ఎదుగుదలకు సహకరిస్తాయి. కనుక అంతరంలోని అన్ని ఆలోచనలను, గుణాలను, లక్షణాలను, రూపాలను, ఆరోగ్యాలను, అనారోగ్యాలను మిగతా అన్నింటినీ ప్రేమతో గమనిస్తూ, వాటిని శాశ్వతమైన ఆనందంతో కూడిన ఫలితాలను అందించమని సూచించండి.

నాకు ఈ మధ్య నోట్లోని చిగురులన్ని ఉబ్బి చీము పట్టింది. తర్వాత చీము మరియు రక్తం కారడం మొదలు పెట్టింది. అప్పుడు ఆనందంతో కూడిన ఆరోగ్యం వైపు నన్ను తీసుకెళ్ళమని ఆ అనారోగ్య లక్షణాలకు గైడ్ చేసాను. ఏడు రోజులు నా శరీరంలో పుట్టిన లక్షణాలన్నింటిని ఇష్టంగా ప్రేమతో అనుభవించాను. ఇలా జరిగిన తర్వాత నా చిగుర్లు మళ్ళీ ఆరోగ్యస్థితికి చేరుకున్నాయి. నేను ఇతర పనులలో బిజీగా ఉండకుండా, ఆ సమస్య నుంచి పారిపోవాలని చూడకుండా, ఆ సమస్యతోనే ఉంటూ, దానికి నా ప్రేమను అందించడం వలనే నాకు ఫలితం లభించింది.

కాబట్టి ఇక్కడ నేను చెప్పదలుచుకున్నది ఏమిటంటే, మన లోపల ఉన్న శక్తులను చూసి భయపడి దాని నుండి పారిపోవాలని లేదా చంపాలని లేదా వాటిని ద్వేషిస్తూ మార్చాలనే ప్రయత్నాలను ఆపి వాటిని ఉన్నది ఉన్నట్టుగా అంగీకరించండి అని. నేను 2004 నుంచి ఇదే చేస్తున్నాను. నాకు ఎన్నో క్లిష్టమైన పరిస్థితులు వచ్చాయి, అయినా కూడా నేను వాటికి ఒక మాస్టర్‌గా ఉండడం లేదా వాటికే అంకితమై వాటికి

సంబంధించిన శక్తులు ఎదగడానికి సహకరించడం వలన, నన్ను ఏ శక్తి చంపకపోవడమే కాకుండా, ఆ క్లిష్టమైన పరిస్థితులే నాకు నా పట్ల విశ్వాసం పెంచేలా చేసాయి.

కాబట్టి పాజిటివ్‌ని సంకల్పించి, దాని కోసం ధ్యానం చేసి న్యూ ఎనర్జీని ఆకర్షించడమే కాకుండా, మన దగ్గర ముందు నుంచే వున్న పాత శక్తులను కూడా పరివర్తనం చెందించగలిగినప్పుడు మాత్రమే, అద్భుతమైన ఫలితాలు వస్తాయి. కనుక మీరు ఏ శక్తులనైనా, అంటే ఏ అనారోగ్య శక్తులనైనా, ఏ మానసిక శక్తులనైనా, లేదా ఏ ఇతర శక్తులనైనా పరివర్తన చేసే విద్యను నేర్చుకోమని సలహా ఇస్తున్నాను. ఈ ఒక్క విద్య నేర్చుకుంటే చాలు మీ జీవితం మొత్తం మీ చేతుల్లోకి వస్తుంది.

ఈ జ్ఞానాన్ని ఆచరిస్తున్న చాలా మంది ఎన్నో అద్భుతాలు సాధించిన తర్వాతే మీకు ఈ అనుభవ జ్ఞానాన్ని అందజేస్తున్నాను. నేను చెప్పింది గుడ్డిగా నమ్మకుండా సాధన చేసి మీరు కూడా అనుభవంలో తెలుసుకోండి. కృషి - పట్టుదలతో సాహసం చేస్తే ఏదైనా సాధ్యమేనని, ఏ సమస్యనైనా మీ అంతట మీరే పరిష్కరించుకోగలుగుతారని, చిన్న చిన్న సమస్యలతో ఆరంభించి, ఆ సమస్యల వల్ల కలిగే బాధలను కొద్ది కొద్దిగా భరించడానికి సిద్ధపడి, వాటిని మీ అంతట మీరే తగ్గించుకుని మీ పట్ల మీరు విశ్వాసం పెంచుకుని జీవితాన్ని ఆనందంగా గడపమని సలహా ఇస్తున్నాను. ఆ తర్వాత మీ ఇష్టం.

** ఈ లింక్‌ని క్లిక్ చేసి ఆడియోలు వరుసగా వింటే మరియు టాపిక్స్ చదివితే, మీకు న్యూఎనర్జీ-అద్వైతం కాన్సెప్ట్ స్పష్టంగా అర్థమవుతుంది. **http://darmam.com/important-topics.html**

**విరాళాలు**

ఈ న్యూ ఎనర్జీ కాన్సెప్ట్‌ను ఆచరించి లబ్ధి పొందినవాళ్ళు, మరెవరైనా విరాళాలు ఇవ్వదల్చుకుంటే, ఈక్రింద చెప్పిన బ్యాంక్ ఎకౌంట్‌లో డబ్బులు వేయగలరు. మీ సహాయం న్యూ ఎనర్జీ జ్ఞానాన్ని చాలామందికి పంచడంలో మాకు ఉత్తేజాన్ని, ప్రోత్సాహాన్ని అందిస్తుంది. A/C Detalis: P.Sreedhar, SBI A/C No: 30603897922, Branch: Hanumakonda, IFSC Code: SBIN0003422. Mobile No: 9390151912. This number also has GooglePay and PhonePe.